పిచ్చమ్మకు మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నివాళి

దాచారంలో పిచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, నాయకులు

మోత్కూరు, ఏప్రిల్ 14 : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేవూరి ధర్మేందర్‌రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల మృతిచెందారు. సోమవారం జరిగిన ఆమె దశ దినకర్మకు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, నోముల భగత్‌కుమార్ వేర్వేరుగా హాజరై పిచ్చమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో ఎమ్మెల్యే మందుల సామేల్, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు సీహెచ్ రాకేశ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, వై.సతీశ్‌రెడ్డి, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు పొన్నెబోయిన రమేశ్, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు చిప్పలపల్లి మహేందర్‌నాథ్, కొణతం యాకూబ్‌రెడ్డి, జంగ శ్రీను, దర్శనాల అంజయ్య, శ్రీరాముల జ్యోతి అయోధ్య, రాజిరెడ్డి, సోంమల్లు, నాగయ్య, మల్లేశ్, మత్స్యగిరి, తిరుమలేశ్, వస్తాద్, నర్సయ్య ఉన్నారు.

అనూరాధ దంపతులకు పరామర్శ

మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు మొగుళ్ల అనూరాధ – శ్రీనివాస్‌రెడ్డి దంపతులను మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగి ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న దంపతులను ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. భర్తకు కిడ్నీ దానం చేసిన అనూరాధను అభినందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ పద్మారెడ్డి, మహిళా విభాగం నాయకులు జ్యోతి, కమలమ్మ, విద్యాసాగర్ ఉన్నారు.

పంట నష్టం వివరాలు నమోదు చేయాలి

● ప్రభుత్వ విప్ ఐలయ్య



మోటకొండూరు : తేర్యాలలో నేలరాలిన మామిడిని పరిశీలించి రైతుతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

ఆలేరు రూరల్/ మోటకొండూరు, ఏప్రిల్ 14 : అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను నమోదు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధికారులకు సూచించారు. ఆలేరు మండలంలోని శారాజీపేట, టంగుటూరు గ్రామాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను, మోటకొండూరు మండలం తేర్యాల గ్రామంలో వరి, నేలరాలిన మామిడి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని, దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానని అన్నారు. రైతులు అధైర్యపడొద్దని సూచించారు. కార్యక్రమాల్లో ఏడీఏ పద్మావతి, ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు నాగార్జున, శాలిని, శివకుమార్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహావిష్కరణ

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 14 : మండల కేంద్రంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన సంఘాలు రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో శివాజీ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోరె మల్లేశం, మజ్జిగ నరేశ్, మాజీ సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే సామేల్

మోత్కూరులో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు, ఏప్రిల్ 14 : సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం మున్సిపల్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ అందరివారన్నారు. జాతిని మేల్కొల్పడం కోసం జీవితం త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.

కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సతీశ్‌కుమార్, ఇన్‌చార్జి తాసీల్దార్ ఉపేందర్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ పేలపుడి వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, సీపీఎం జిల్లా నాయకుడు బొల్లు యాదగిరి, దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కూలిన పాఠశాల ప్రహరీ పరిశీలన

అడ్డగూడూరు, ఏప్రిల్ 14 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈదురుగాలులకు కూలిన ప్రహరీని ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోడ నిర్మాణానికి రూ.6లక్షలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఐదు రోజుల్లో పనులు ప్రారంభించి జూన్ వరకు పూర్తి చేస్తామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజినా, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జోజి, నాయకులు విద్యాసాగర్, సోమన్న, చిరంజీవి, సత్యనారాయణ, సైదులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ఉద్యమకారుల సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామన్నపేట, ఏప్రిల్ 14 : కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే చాంద్ అన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 21న నిర్వహించే ఉద్యమకారుల సభ పోస్టర్‌ను మండల కేంద్రంలో సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని పలువురు కోరారు. కార్యక్రమంలో నాయకులు బందెల రాములు, కూనూరు శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు సురేందర్, నోముల శంకర్, గాదె శోభా రాణి, కొమ్ము శేఖర్, విజయ్, కృష్ణ పాల్గొన్నారు.

'పాడి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి'

సదస్సు కరపత్రాలను విడుదల చేస్తున్న పాడి రైతుల సంఘం నాయకులు

రాజాపేట, ఏప్రిల్ 14 : పాడి రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పాడి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మంగ నర్సింహులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆలేరులో ఈ నెల 24న జరిగే రాష్ట్ర పాడి రైతుల సదస్సు కరపత్రాలను సోమవారం రాజాపేట, రఘునాథపురం, బొందుగుల గ్రామాల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు రెండో ప్రధాన ఆధారంగా పాల ఉత్పత్తి చేసి జీవనోపాధి పొందుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు రక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లీటరు పాలకు ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. సదస్సులో పాడి రైతుల సమస్యలను చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజాపేట సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్, పాడి రైతులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : దామెర గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్టలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, నాయకులు



భువనగిరి అర్బన్ : అంబేద్కర్ నివాళి అర్పిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంతరావు

అంబేద్కర్ సేవలు మరువలేనివి

● మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్ : జై భీమ్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 14 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జై భీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తా నుంచి నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. అనంతరం వినాయక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. బాబాసాహెబ్ ఆశయంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, నాయకులు రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల సత్తిరెడ్డి, బీరు మల్లయ్య, నరేందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకట్, మధుసూదన్‌రెడ్డి, అజీముద్దీన్, జహంగీర్, భిక్షపతి, పద్మ, బబ్లు, అంజద్, ఇస్మాయిల్, రహీం, శ్రీనివాస్, నితిన్, సూరజ్ పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో అంబేద్కర్ చిత్రపటాలకు అధికారులు, ఉద్యోగులు, నాయకులు నివాళులర్పించారు. కూడళ్లలో బాబాసాహెబ్ విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, ప్రజా, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పలుచోట్ల పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. బీబీనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు. అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మందుల సామేల్ పూలమాల వేసి నివాళులర్పించారు. చౌటుప్పల్ మండలం దామెరలో అంబేద్కర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, నాయకులు నివాళులర్పించారు. యాదగిరిగుట్ట ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. వలిగొండ మండల కేంద్రంలో బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తొర్రూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. అణగారిన వర్గాల హక్కులు, చట్టాల కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, డీసీపీ అక్షాంశ్‌యాదవ్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈఓ శోభారాణి, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, సంక్షేమ శాఖ జిల్లా అధికారి నర్సింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ శంకరయ్య, నాయకులు

భువనగిరి కలెక్టరేట్ : తాజ్‌పూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్

భూదాన్ పోచంపల్లి : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) : మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీడీఓ రాములునాయక్, అధికారులు

వలిగొండలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

రామన్నపేట : తాసీల్దార్ కార్యాయంలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తాసీల్దార్ లాల్‌బహదూర్, కార్యాలయ సిబ్బంది

రేగులకుంటలో వడగండ్ల వానకు రాలిపోయిన వరి పంటను చూపిస్తున్న రైతులు

వడగండ్ల వానకు నేలరాలిన వడ్లు

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 14 : మండలంలోని కొరటికల్, రేగులకుంట, చిన్నగూడెం గ్రామాల్లో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాల్లో వడ్లు రాలాయి. చెట్లు కూలిపోయాయి. పంటలు నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 14 : అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తంగా ఉండటమే పరిష్కారమని యాదగిరిగుట్ట ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో సోమవారం స్టాల్‌ను నిర్వహించి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్నందున అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ ఆఫీసర్ హమీద్

యాదగిరిగుట్ట దేవస్థానానికి రెండు బ్యాటరీ వాహనాలు

ఆలయ ఈఓ భాస్కర్‌రావుకు ఎలక్ట్రికల్ వాహనాలకీ అందిస్తున్న ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి, చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్‌కుమార్

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 14 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ రెండు బ్యాటరీ వాహనాలను అందజేసింది. సోమవారం ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.16 లక్షల విలువ చేసే బ్యాటరీ వాహనాలను ఆలయ ఈఓ భాస్కర్‌రావుకు అందజేశారు. అనంతరం జెండాను ఊపి వాహనాలను ప్రారంభించారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి

● డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆలేరు టౌన్, ఏప్రిల్ 14 : వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు భారీగా తరలి రావాలని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆలేరు పట్టణంలోని బస్టాండ్ వద్ద సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ కేసీఆర్ సారే రావాలంటున్నారన్నారు. ఈ సభ ద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను కన్న బిడ్డలుగా చూసుకొని వారి అభ్యున్నతికి పాటుపడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, అది గ్రహించే స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసుకుంటూ పోతున్నదని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం గౌడ్, నాయకులు పత్తి వెంకటేశ్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, బేతి రాములు, బింగి నర్సింహులు, సిరిగిరి సాగర్, సుధీర్‌కుమార్, ఉప్పలయ్య, బాలరాజు, నర్సింహులు, ఫయాజ్, టింకు, ఈశ్వర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

● విగ్రహావిష్కరణలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

అడ్డగూడూరు, ఏప్రిల్ 14 : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోవిందాపురంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యర్యంలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ విగ్రహాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆకాశం, భూమి ఉన్నంత వరకూ అంబేద్కర్ ఉంటారన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మాజీ జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, నాయకులు ఆంథోని, జోసెఫ్, జనార్దన్‌రెడ్డి, సత్యంగౌడ్, బాబుమహజన్, అనిల్‌కుమార్, పేతూరి, బాలశౌరి, సైదులు పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి : ఇమ్రాన్

మోత్కూరు, ఏప్రిల్ 14 : అసంఘటిత రంగంలో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సోమవారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటి రమేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, నాయకులు మత్స్యగిరి, తిరుపతి, మల్లేశ్, యాదగిరి, నర్సింహాచారి, భిక్షం, పవన్ పాల్గొన్నారు.

'కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకు ఉద్యమించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న ఇమ్రాన్

రామన్నపేట, ఏప్రిల్ 14 : ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకు కార్మికులు ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండెం నర్సింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే నర్సింహ, మండల అధ్యక్ష, కార్యదర్శులు దుర్యోధన్, శివరాత్రి సమ్మయ్య, నాయకులు భగవంత, యాదయ్య, సుదర్శన్, శంకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కృష్ణయ్య

ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 14 : సైబర్ నేరాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కృష్ణయ్య సూచించారు. మండల కేంద్రంలో వివిధ గ్రామాల ప్రజలకు సోమవారం సైబర్ నేరాలు, దొంగతనాల నియంత్రణపై అవగాహన కల్పించారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండడంతోపాటు ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. గ్రామాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, దయాకర్, వెంకటేశ్, రాములు పాల్గొన్నారు.

మత్తడికి మరమ్మతులు ఎప్పుడో!

కుంగి రెండున్నరేండ్లు అయినా పట్టించుకోని అధికారులు

రాజాపేట : కుర్రారం చెరువులో కుంగిన మత్తడి

రాజాపేట, ఏప్రిల్ 13 : మండలంలోని కుర్రారం గ్రామ శివారులో గల అతి పెద్ద చెరువు మత్తడి కుంగిపోయి రెండున్నరేండ్లు అవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. మరమ్మతులు చేపట్టకపోవడంతో నీళ్లు నిల్వ ఉండక చెరువు వెలవెలబోతున్నది. ఈ చెరువు కింద 257 ఎకరాల ఆయకట్టు ఉంది. ఒకసారి నిండితే ఆయకట్టుతోపాటు పారుపల్లి, బూర్గుపల్లి, నెమిలె, దూదివెంకటాపురం, జాల గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగి బోర్లు, బావులు పుష్కలంగా పోస్తాయి. అలాంటి చెరువులోకి రెండున్నరేండ్ల కింద భారీగా వరద నీరు వచ్చి చేరడంతో నిండుకుండలా మారి మత్తడి కుంగిపోయింది. అప్పటి నుంచి మరమ్మతులు చేయకపోవడంతో నీళ్లు నిల్వలేక చెరువు ఒట్టిపోయింది. ఆయకట్టు బీడు భూములుగా మారాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయలో మరమ్మతులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించింది. కానీ.. ప్రభుత్వం మారడంతో మరమ్మతులకు నోచుకోలేదు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మరమ్మతులు చేపడుతామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఏడాదిన్నర దాటుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మరమ్మ